# ప్రశ్నల తయారీలో స్పష్టత అవసరం

సి.సి.ఇ. విధానంలో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయడం కంటే కూడా మంచి ప్రశ్నలను ప్రశ్నలను రూపకల్పన చేయడం చాలా ముఖ్యమైనది. అపుడే అవి విద్యార్థుల స్థాయికి చేరుకుంటాయి. ప్రశ్నలతో విద్యార్థి తికమక పెట్టేలా చేయకూడదు. విద్యార్థులను ఇబ్బంది పెట్టడం కోసమని క్రొత్త విధానంలో ప్రశ్నలు రూపకల్పన చేసేటపుడు స్పష్టంగా సరియైన రీతిలో ప్రశ్నను సంధించినపుడే అవి విద్యార్థులకు అవగాహన అవుతాయి. లేదంటే తికమక పడి నిందించడం ఖాయం.

విద్యార్థులకు కేవలం తను చదివే పాఠ్యపుస్తకమే కాదు, అతను ఎదుర్కొనబోయే ప్రశ్న పత్రం కూడా చైల్డ్ ఫ్రెండ్లీ అనిపించేలా ఉండాలి. అపుడే అది సి.సి.ఇ. అవుతుందని నా అభిప్రాయం. మీలో ఎందరు ఏకీభవిస్తారో ?!

అందులో ఏ విద్యా ప్రమాణం క్రింద ఎలాంటి ప్రశ్నలను ఎంపిక చేయాలని నిర్ణయించుకోవడానికి చక్కని ప్రణాళిక అవసరం.

<u>ప్రశ్న :</u> తమిళనాడు : తమిళం = ఆంధ్రప్రదేశ్ : ___________

A) హిందీ B) మళయాళం C) హైదరాబాదు D) అమరావతి

దీనికి సమాధానం ఏమిటని కొందరు మిత్రులను , విద్యార్థులను అడిగితే.....

| | | |
|---|---|---|
| తెలుగు | ఆంధ్రం | తెలుగు కదా |
| ????? | ప్రశ్న అర్థం కాలేదు | సరిచూడండి |
| మళయాలాన్ని తెలుగుగా అనుకోవాలా | ఏ పరీక్షలో అడిగారు | ప్రశ్న తప్పు |
| ఏం మాష్టారు ఇలాంటి ప్రశ్న అడిగారు | సమాధానం లేదు | ?????? |
| తెలుగు లేదు కాబట్టి అమరావతి | హైదరాబాద్ 10 సం దాకా | confusion |

ఇవి భిన్న అభిప్రాయాలు. అంటే ప్రశ్న సరియైన రీతిలో అడుగబడలేదని స్పష్టంగా తెలుస్తుంది.

**ఇలాంటి ప్రశ్నలను Word analogy అంటారు**

వీటిలో మొదటి జతలో పదాల మధ్య సంబంధం ఎలా ఉందో రెండవ జతలో కూడా అలాగే ఉండాలి

అపుడే సరియైనట్లు

తమిళనాడు : తమిళం

అంటే అక్కడ మాట్లాడే భాష తమిళం

ఆంధ్రప్రదేశ్ : __________

అంటే ఇక్కడ / అక్కడ భాష తెలుగు

సరియైన సమాధానం లేదు

కనుక ప్రశ్నను తప్పని చెప్పక తప్పదు

దగ్గరి సమాధానాలు వేరేవి ఉన్నప్పటికీ.

సరియైన రీతిలో

<u>ప్రశ్న :</u> తమిళనాడు : తమిళం = ఆంధ్రప్రదేశ్ : ___________

A) హిందీ B) మళయాళం C) తెలుగు D) కన్నడం

మరో ప్రశ్న: కార్బోనైజేషన్ : బొగ్గు : : ప్లాంక్ టన్ : ----------

A) సహజవాయువు B)పెట్రోలియం C)పెట్రోరసాయన ఉత్పన్నం D)ప్లాస్టిక్

IGNITE PHYSICS THINK BETTER ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

ఇందులో

బొగ్గు ఏర్పడే ప్రక్రియ కార్బోనైజేన్

పెట్రోలియం ఏర్పడే ప్రక్రియ ప్లాంక్ టన్ కాదు

ప్లాంక్ టన్ ఒక జీవి

కనుక Word analogy ప్రకారం ప్రశ్న తప్పు

క్రొత్త విధానంలో ప్రశ్నలు రూపకల్పన చేసేటపుడు స్పష్టంగా సరియైన రీతిలో ప్రశ్నను సంధించినపుడే అవి విద్యార్థులకు అవగాహన అవుతాయి.

**ఓ ప్రశ్న పత్రం లో ఇవ్వబడిన**

మరో ప్రశ్న: విద్యుత్ ప్రవాహానికి ప్రమాణాలు : ఆంపియర్ , అయితే నిరోధానికి ప్రమాణాలు : .................... ( AS-2)

A) ఓమ్ B) ఓల్ట్ C) జౌల్ D) కులూంబ్

నిజానికి ఈ ప్రశ్న సరియైనదే కానీ ఇలా ఇవ్వడం వల్ల గందరగోళానికి గురవుతారు విద్యార్థులు.

ఇదే ప్రశ్నను ' : ' గుర్తు లేకుండా అడిగినా పెద్దగా తేడా లేదు.

విద్యుత్ ప్రవాహానికి ప్రమాణాలు ఆంపియర్ , అయితే నిరోధానికి ప్రమాణాలు .................... ( AS-I)

కానీ ఇలా అడిగితే సాధారణ ప్రశ్న అయింది కనుక అది AS-I క్రిందకు వస్తుంది. అందువల్ల కేవలం దానిని AS-2 (విద్యాప్రమాణం) క్రిందకు మార్చడం కోసం ఆ ప్రశ్నను అలా తికమకగా ఇవ్వడం జరిగినదని అర్థమవుతుంది.

ఇటువంటి ప్రశ్న వల్ల ఆ ప్రశ్న ఏమిటో ? ఆ చుక్కలు ఎందుకిచ్చారో ? మనకు తెలియని క్రొత్త లాజిక్ ఏమైనా ఉందేమో? అని విద్యార్థులు సందిగ్ధతకు లోనవక తప్పదు.

## సరియైన రీతిలో

ప్రశ్న : విద్యుత్ ప్రవాహానికి ప్రమాణాలు ఆంపియర్ , అయితే నిరోధానికి ప్రమాణాలు ....................

A) ఓమ్ B) ఓల్ట్ C) జౌల్ D) కులూంబ్

IGNITE PHYSICS * THINK BETTER *
ignitephysics.weebly.com

ప్రశ్న : విద్యుత్ నిరోధానికి ప్రమాణాలు ....................

A) ఓమ్ B) ఓల్ట్ C) జౌల్ D) కులూంబ్

ప్రశ్న : విద్యుత్ ప్రవాహం : ఆంపియర్ : : విద్యుత్ నిరోధం : ....................

A) ఓమ్ B) ఓల్ట్ C) జౌల్ D) కులూంబ్

ప్రశ్న : విద్యుత్ ప్రవాహం : ఆంపియర్ = విద్యుత్ నిరోధం : ....................

A) ఓమ్ B) ఓల్ట్ C) జౌల్ D) కులూంబ్

???????????????????????????!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!..........................!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!??????????????????

**ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ( సిసిఇ కనుక )**

**ఇంకా ఇంత కంటే మంచి రూపంలో ప్రశ్నను తయారు చేయాలి.**

**The Question Paper Should also be Child Friendly**

**ఈ వ్యాఖ్యను సకారాత్మకంగా భావించగలరని భావిస్తున్నాను.**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com